# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి : ఝాన్సీ రెడ్డి 2


సంపుటి : 01 | సంచిక : 199 | వరంగల్ | మంగళవారం, 28 ఏప్రిల్ 2026 | పేజీలు : 02


# రైతులు ఇబ్బంది పడొద్దు

- కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండాలి
- వేసవి జాగ్రత్త లు తీసుకోండి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా







**పాలకుర్తి వాణి, జనగామ :** జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని, రైతులకు ఇబ్బందులు కలిగితే అందుకు కారణం అయిన వారిపైన చర్యలు తప్పవని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ మీద సోమవారం మినీ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ, ఐకేపీ, సివిల్ సప్లై, రవాణ, మార్కెటింగ్ శాఖ ల అధికారులతో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు సంబంధిత అధికారులు అలర్ట్ గా ఉండాలన్నారు. అలసత్వం, నిర్లక్ష్యం వహించి రైతులకు ఇబ్బందులు పడే పరిస్థితులను కలిగిస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బెన్ షాలోం, జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, సివిల్ సప్లై డీఎం హతీ రామ్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా మార్కెటింగ్ అధికారి రామ కృష్ణ, ఇంచార్జి డీఆర్డీవో నూరోద్దీన్, ఇంచార్జి డీసీఎస్‌వో పావని తదితరులు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాల పరిశీలన

జిల్లా ధాన్యం కొనుగోలు ప్రక్రియ టోకెన్ పద్ధతి ప్రకారంగా జరగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కేంద్ర నిర్వాహకులను, వ్యవసాయ, సివిల్ సప్లై అధికారులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జగనామ మండలం పెంబర్తిలో ఏర్పాటు చేసిన ఐకేపీ, పీఏసీఎస్‌కి సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేందుకు మూడు దశల్లో టోకెన్ పద్ధతిని పెట్టడం జరిగిందని, దీనిని ఆయా శాఖల అధికారులు తూచ తప్పకుండా పాటించాలని ఆదేశించారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# కార్యకర్తలు కష్టపడి పని చేయాలి

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** కాంగ్రెస్ పార్టీ కొరకు కార్యకర్తలు సైనికుల వాలే కృషి చేస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పాలకుర్తి మండలం పెద్దతండ బి దుబ్బ తండా పరిధిలోని కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసు



కెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమార్ స్వామి గౌడ్, గ్రామపార్టీ అధ్యక్షుడు లకావత రవి, భానోత్ అనిల్ కుమార్, వార్డ్ సభ్యులు మాణిక్యరావు, లకావత్ యాకోబు, దారావత్ తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లకావత్ హథిరాం, ముసుకు రవి, భూక్యా లాలు, బానోతు సురేందర్, యూత్ అధ్యక్షులు లకావత్ వెంకన్న, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బానోత్ నవీన్, మరియు నునవత్ హరిలాల్, భూక్యా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఝాన్సీరెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, హనుమండ్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎండాకాలంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం ఎంతో అవసరమని, చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రయాణికులు, కార్మికులు, స్థానిక ప్రజలకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. సేవా భావంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నిరసన

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** తాము పండించిన ధాన్యం కొనండి మహాప్రభో అని రైతులు అధికారులను వేడుకున్నారు. సోమవారం పాలకుర్తి మండలం లోని ఇరవెన్ను గ్రామంలో రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి దాదాపు 20 రోజులు అవుతున్న ఇంతవరకు ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదని వాపోయారు. కొనుగోలు కేంద్రంలో దాన్యం కుప్పలు కుప్పలుగా పేరుకపోయిందని వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. వర్షం పడితే ధాన్యం మొత్తం దెబ్బతింటుందని వెంటనే కొనుగోలు చేయాలని వేడుకున్నారు.



# మహిళలతో మాచర్ల భిక్షపతి మాట ముచ్చట

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** దేశ రాజకీయాలలో మహిళల పాత్ర పెంచడానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజకీయాలలో మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లను కల్పించే ఉద్దేశంతో ఉభయసభలలో బిల్లును ప్రవేశ పెట్టగా ఆ బిల్లు వీగిపోయిన సందర్భంగా బీజేపీలో సాధారణ కార్యకర్తగా కార్యాచరణను ప్రారంభించిన డాక్టర్ కల్నల్ మాచర్ల భిక్షపతి సోమవారం తన సొంత గ్రామం జనగామ జిల్లా, పాలకుర్తి మండలం బమ్మెర గ్రామం, పాలకుర్తి పట్టణంలో పర్యటించి మహిళలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మహిళలకు దేశ రాజకీయాలలో, చట్టసభల్లో రిజర్వేషన్ల గురించి 33 శాతం మహిళా రిజర్వేషన్ల ఆవశ్యకతను వివరించారు. మహిళామణుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పార్లమెంటులో మహిళా బిల్లును అడ్డుకోవడం ప్రతిపక్షాల దుర్మార్గమైన చర్యగా మహిళలు అభిప్రాయపడ్డారు. ముక్తకంఠంతో ఖండించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు దుంపల సంపత్ పాల్గొన్నారు.



### సీఎం చిత్రపటానికి

# పాలాభిషేకం

**పాలకుర్తి వాణి, జనగామ :** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆర్టీసీ కార్మికుల చిరకాల కోరిక మేరకు ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసినందుకు జనగామ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్టీసీ బీసీ ఉద్యోగుల గౌరవ అధ్యక్షులు, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ బనుక శివరాజ్ యాదవ్ హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 39000 వేల మంది ఉద్యోగులు, కార్మికులు ఆర్టీసీలో పనిచేస్తూ ఇప్పటి వరకు ఎలాంటి ప్రభుత్వ బెనిఫిట్స్ లేకుండా, పీఆర్సీ లేకుండా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకుండా, వారు పనిచేస్తున్న విషయాన్ని గమనించి రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి గొప్ప నిర్ణయం తీసుకొని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం శుభ పరిణామం అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో సూపరింటెండెంట్ యాదమని, జనగామ డిపో బీసీ సంక్షేమ సంఘం ఉద్యోగ నాయకులు లింగం, దుర్గయ్య, అంజయ్య, కిషన్, నరేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



# బస్ షెల్టర్‌ను ప్రారంభించిన ఎర్రబెల్లి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణ పురం గ్రామంలో ఉప సర్పంచ్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన పడిశే అశోక్ సొంత ఖర్చులతో నిర్మించిన బస్ షెల్టర్ ను మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు. తాను పుట్టి పెరిగిన గ్రామానికి ఏదైనా చేయాలనే తపనతో ఎండలో నిలబడి బస్సు కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులను చూసి చలించిపోయి గ్రామానికి ఏదైనా చేయాలనే ఆలోచనతో చేతిలో చిల్లి గవ్వ లేకున్నా తన సంవత్సర జీతాన్ని వెచ్చించి తన తల్లి జ్ఞాపకార్థం 2 లక్షల రూపాయల ఖర్చుతో బస్ షెల్టర్ నిర్మించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల నాయకలు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341